# పత్ర-పుష్పము

## “నిశ్చయబుద్ధి కలవారిగా అయ్యి సదా నిశ్చింత స్థితిలో ఉన్నట్లయితే సఫలత స్వతహాగా లభిస్తుంది”

## (నిమిత్త టీచర్లు మరియు సర్వ బ్రాహ్మణ కుల భూషణులైన సోదరీ-సోదరుల పట్ల శుభ ప్రేరణలు)

## 20-02-2026

ప్రాణప్రియమైన అవ్యక్తమూర్త మాత-పిత బాప్‌దాదాల అతి ప్రియమైన, సదా నిశ్చయబుద్ధి, నిశ్చింత స్థితిలో ఉండే, ప్రతి అడుగు శ్రీమతమనుసారముగా నడుచుకునే, నిమిత్త టీచర్ అక్కయ్యలు మరియు దేశ-విదేశాలలోని సర్వ బ్రాహ్మణ కులభూషణ సోదరీ-సోదరులు, ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతులను స్వీకరించండి.

తర్వాత సమాచారమేమనగా - త్రిమూర్తి శివ జయంతి యొక్క పావన పండుగను అందరూ చాలా ఉల్లాస-ఉత్సాహాలతో జరుపుకున్నారు, అన్ని వైపుల నుండి చాలా మంచి-మంచి సమాచారాలు లభిస్తున్నాయి. మధుబన్‌లో కూడా అన్ని స్థానాలలో శివబాబా జెండాను ఎగురవేస్తూ అందరూ ఒకరికొకరు అభినందనలు తెలిపుకున్నారు, ఎన్నో సంతోషాలను జరుపుకున్నారు. ప్రియమైన బాప్‌దాదా కూడా తమ మహావాక్యాలలో అందరికీ అభినందనలు తెలుపుతూ హోమ్‌వర్క్ ఇచ్చారు, అదేమిటంటే - పిల్లలూ, ఇప్పుడు విశేషంగా వ్యర్థ సంకల్పాలను మరియు తమ లోపాలు-బలహీనతలు అనే జిల్లేడు పుష్పాలను బాబాకు అర్పించండి. కావున, దాని అనుసారంగా అటెన్షన్ పెడుతూ సంగమము యొక్క అమూల్యమైన సమయాన్ని మరియు సంకల్పాలను సఫలము చేసుకుంటూ ఉండవచ్చు.

ఇప్పుడు మార్చ్ నెలలో హోలీ పావన పండుగ ఉంది. ఈ పండుగ కూడా గతించిందేదో గతించిపోయింది అనుకుని పరస్పరములో మంగళ మిలనాన్ని జరుపుకోవడానికి మరియు సంపూర్ణ పావనముగా అయ్యే ప్రతిజ్ఞ యొక్క చాలా సుందరమైన స్మృతిచిహ్న పండుగ. కావున అందరికీ ఈ విశేషమైన పండుగ యొక్క చాలా-చాలా హృదయపూర్వకమైన అభినందనలు.

చూడండి, ప్రతి నెల ఒక కొత్త విషయము గురించి ప్రియమైన బాప్‌దాదా యొక్క అవ్యక్త ప్రేరణలు అందరి వద్దకు పంపించడము జరుగుతుంది. డబల్ విదేశీ సోదరీ-సోదరులు కూడా అవ్యక్త పరివారములో కలిసి దీని నుండి చాలా మంచి లాభాన్ని పొందుతున్నారు. ఈ నెల కోసము ప్రియమైన బాప్‌దాదా యొక్క విశేషమైన సూచన ఏమిటంటే - పిల్లలూ, “నిశ్చయబుద్ధి కలవారిగా అయ్యి సదా నిశ్చింత స్థితిని అనుభవము చేయండి”, ఎప్పుడైతే నిశ్చింత స్థితిలో ఉంటూ ఏదైనా కార్యాన్ని చేస్తారో, అది తప్పకుండా సఫలమవుతుంది ఎందుకంటే నిశ్చింత స్థితిలో ఉన్నట్లయితే బుద్ధి యథార్థమైన నిర్ణయము తీసుకుంటుంది, మరియు నా విజయము జరిగే ఉంది అన్న నిశ్చయము కూడా ఉంటుంది. వారు ఎప్పుడూ ఎందుకు, ఏమిటి అన్న ప్రశ్నలలో చిక్కుకోరు. నిశ్చయబుద్ధి పిల్లలు అన్ని చింతల నుండి అతీతముగా ఉన్న కారణముగా సదా నిశ్చింత చక్రవర్తులుగా ఉంటారు. వారికి - మేము ఈశ్వరీయ ఖజానాలకు యజమానులము మరియు పరమాత్మునికి బాలకులము అన్న విశ్వాసము ఉంటుంది. ఈ ఈశ్వరీయ ఖజానాలు ఈ జన్మలోనే కాకుండా అనేక జన్మలు తోడుగా ఉన్నాయి మరియు తోడుగా ఉంటాయి.

వర్తమాన తమోగుణీ వాతావరణములో అనేక రకాల సమస్యలు రావడమైతే స్వాభావికమే కానీ నిశ్చయబుద్ధి, త్రికాలదర్శి పిల్లల కర్తవ్యము ఏమిటంటే - సమాధాన స్వరూపులుగా అయ్యి, ఆ సమస్యలను పరివర్తన చేయడము. సమస్యలే మాయ యొక్క స్వరూపము. మాయకు ఛాలెంజ్ చేసినప్పుడు అది తప్పకుండా ఎదుర్కుంటుంది కానీ మీరు మీ నిశ్చయబుద్ధి విజయీ స్వరూపము ద్వారా నథింగ్ న్యూ (కొత్తేమీ కాదు) అనుకుని దాటి వేసినట్లయితే నిశ్చింత చక్రవర్తులుగా ఉంటారు. చెప్పండి, మధురమైన సోదరీ-సోదరులారా, ఈ విధంగా ప్రియమైన బ్రహ్మాబాబా సమానముగా నిశ్చింత చక్రవర్తి స్థితిని అనుభవము చేస్తుంటారు కదా! ఇప్పుడు బాబా తమ పిల్లలను ఈ విధంగా నిశ్చింతగా చూడాలను అనుకుంటున్నారు.

ఇకపోతే మధుబన్ వరదానీ భూమిలో, సదా బాబా పిల్లల యొక్క ఆకర్షణ ఉంది. ఇప్పుడు నలువైపుల నుండి సేవకు నిమిత్తమైన డబల్ విదేశీ సోదరీ-సోదరులు మధుబన్‌కు చేరుకుంటున్నారు. నేను మరియు జయంతి దీదీ, అలాగే విదేశాల నుండి పెద్ద అక్కయ్యలు, అన్నయ్యలు అందరూ మధుబన్‌కు చేరుకున్నారు. ప్రతి ఒక్కరి హృదయములో బాబాను ప్రత్యక్షము చేయాలనే ఉల్లాసము సదా ఉండనే ఉంటుంది, కావున అందరూ కలిసి పూర్తి సంవత్సరము కోసము స్వ ఉన్నతి మరియు సేవా ప్లాన్లను తయారుచేస్తాము, అలాగే దానితో పాటుగా యోగ తపస్య కూడా చేస్తాము.

అచ్ఛా - అందరికీ చాలా-చాలా స్మృతులు...

ఈశ్వరీయ సేవలో,

బి.కె.మోహిని

ముఖ్య ప్రశాసకురాలు, బ్రహ్మాకుమారీస్.

## అవ్యక్త ప్రేరణలు

## నిశ్చయమనే పునాదిని దృఢంగా చేసుకుని సదా నిర్భయంగా, నిశ్చింతగా ఉండండి

1. ఎప్పుడైనా పెద్దవారి చేతిలో తమ చెయ్యి ఉన్నప్పుడు ఆ చిన్నవారి స్థితి ఏ చింత లేకుండా నిశ్చింతగా ఉంటుంది. ప్రతి కర్మలోనూ బాప్‌దాదా నా తోడుగా కూడా ఉన్నారు మరియు నా ఈ అలౌకిక జీవితము యొక్క చెయ్యి వారి చేతిలో ఉంది అని మీకు నిశ్చయము ఉంది అనగా జీవితాన్ని వారికి అర్పించేసారు, అప్పుడిక దాని బాధ్యత కూడా వారిదే అవుతుంది. అన్ని భారాలను బాబాపై పెట్టి స్వయాన్ని తేలికగా చేసుకున్నట్లయితే సదా నిశ్చింతగా ఉంటారు మరియు ప్రతి కార్యము ఏక్యురేట్‌గా అవుతుంది.

2. ఎవరైతే నిశ్చయబుద్ధి కలవారిగా ఉంటారో వారు నిశ్చింతగా ఉంటారు, వారికి ఏ విధమైన చింతన లేక చింత ఉండదు. "ఏమి అయ్యింది? ఎందుకు అయ్యింది? ఇలా అవ్వకుండా ఉండి ఉంటే" - ఇది వ్యర్థ చింతన. నిశ్చయబుద్ధి కలవారు నిశ్చింతగా ఉంటారు, వారు ఎప్పుడూ వ్యర్థ చింతన చెయ్యరు. సదా స్వచింతనలో ఉండేవారు స్వస్థితి ద్వారా పరిస్థితిపై విజయాన్ని ప్రాప్తి చేసుకుంటారు.

3. విజయులుగా అయ్యేందుకు పునాది - "నిశ్చయము". పునాది ఒకవేళ పక్కాగా ఉన్నట్లయితే భవనము కదలలేదు, నిశ్చింతగా ఉంటారు. ఒకవేళ పునాది కచ్చాగా ఉన్నట్లయితే కొద్దిపాటి తుఫాను వచ్చినా కానీ, కొద్దిగా భూమి కంపించినా కానీ, మా భవనము కూలిపోదు కదా లేక పగుళ్ళు ఏమీ రావు కదా అని భయమేస్తుంది. కానీ నిశ్చయమనే పునాది పక్కాగా ఉన్నట్లయితే నిర్భయులుగా మరియు నిశ్చింతగా ఉంటారు.

4. నిశ్చయము సదా నిశ్చింతగా చేస్తుంది మరియు ఎవరైతే నిశ్చింత స్థితిలో ఉంటూ ఏ కార్యమునైనా చేస్తారో వారు ఆ కార్యములో తప్పకుండా సఫలురవుతారు ఎందుకంటే నిశ్చింత స్థితిలో బుద్ధి యథార్థ నిర్ణయము తీసుకుంటుంది. యథార్థ నిర్ణయానికి ఆధారము - నిశ్చయ బుద్ధి, నిశ్చింత స్థితి, ఇక అందులో ఆలోచించవలసిన అవసరము కూడా ఉండదు.

5. ప్రతి అడుగు శ్రీమతమనుసారముగా ఉన్నట్లయితే సదా నిశ్చింతగా ఉంటారు మరియు నిశ్చింతగా ఉన్నట్లయితే సదా యథార్థ నిర్ణయము ఇస్తారు. ఎప్పుడైతే నిర్ణయము యథార్థముగా ఉంటుందో అప్పుడు విజయులు అవుతారు. త్రికాలదర్శి ఆత్మ సదా నిశ్చింతగా ఉంటుంది ఎందుకంటే మా విజయము లభించే ఉంది అని వారికి నిశ్చయము ఉంటుంది.

6. నిశ్చయబుద్ధి కల పిల్లలు సదా హర్షితముగా మరియు నిశ్చింతగా ఉంటారు. చింత అనేది సంతోషాన్ని సమాప్తము చేస్తుంది మరియు నిశ్చింతగా ఉన్నట్లయితే సదా సంతోషము ఉంటుంది. ఎప్పుడైనా ఏ విషయములోనైనా - ఎందుకు జరిగింది, ఎలా జరిగింది, ఏమవుతుందో... అన్న ప్రశ్నలు వస్తే, అప్పుడు చింత కలుగుతుంది. ఎందుకు, ఏమిటి, ఎలా - ఇది చింతతో కూడిన అల. కొంతమంది ఏమంటారంటే - నాకే ఎందుకు ఇలా జరుగుతుంది? నాకే ఈ బంధనము ఎందుకు ఉంది! నా వెనుకే మాయ ఎందుకు వస్తుంది! ఎందుకని నా లెక్కాచారమే కఠినముగా ఉంది? "ఎందుకు" అనేది రావటమనగా చింతతో కూడిన అల వచ్చినట్లు. ఎవరైతే ఈ చింతల నుండి దూరముగా ఉంటారో వారే నిశ్చింతగా ఉంటారు.

7. నిశ్చయబుద్ధి కలవారు అంటే అర్థము నిశ్చింత చక్రవర్తులు, వారే బాబా సమానమైనవారు. వినాశీ ధనము కలవారు ఎంతగా సంపాదిస్తారో అంతగానే సమయమనుసారముగా చింతలో ఉంటారు. కానీ ఎవరికైతే - మేము ఈశ్వరీయ ఖజానాలకు యజమానులము మరియు పరమాత్మునికి బాలకులము అన్న విశ్వాసము ఉంటుందో, వారు సదా స్వప్నములో కూడా నిశ్చింత చక్రవర్తులుగా ఉంటారు, ఎందుకంటే వారికి - ఈ ఈశ్వరీయ ఖజానాలు ఈ జన్మలోనే కాక అనేక జన్మలు తోడుగా ఉన్నాయి, తోడుగా ఉంటాయి అని విశ్వాసము ఉంటుంది. అందుకే వారు నిశ్చయబుద్ధి కలవారిగా నిశ్చింతగా ఉంటారు.

8. సమస్యల పని రావటము, నిశ్చయబుద్ధి ఆత్మల పని సమాధాన స్వరూపముతో సమస్యను పరివర్తన చెయ్యటము. ఎందుకని? బ్రాహ్మణ ఆత్మలైన మీలోని ప్రతి ఒక్కరూ బ్రాహ్మణ జన్మ తీసుకోవటముతోనే - మేము మాయాజీతులుగా అయ్యేవారము అని మాయను ఛాలెంజ్ చేసారు. సమస్య స్వరూపము మాయ స్వరూపము. ఛాలెంజ్ చేసిన తర్వాత మరి మాయ ఎదిరించడమైతే ఎదిరిస్తుంది, కానీ మీరు దానిని నిశ్చయబుద్ధి విజయీ స్వరూపముతో, నథింగ్ న్యూ (కొత్తేమీ కాదు) అని భావిస్తూ దాటేసినట్లయితే నిశ్చింత చక్రవర్తులుగా ఉంటారు.

9. మీకు ఏ డ్యూటీ లభించినా కానీ అందులో సదా ఏక్యురేట్‌గా ఉండండి. ఎవరైతే డ్యూటీలో ఏక్యురేట్‌గా ఉంటారో, వారిని అందరూ నిజాయితీపరులు, విశ్వాసపాత్రులు అన్న దృష్టితో చూస్తారు. ఇక్కడ కూడా ఎవరైతే ఏక్యురేట్‌గా సేవలో ఉంటారో, వారే బాబాకు విశ్వాసపాత్రులు. ఒకటేమో బాబాపై పూర్తి విశ్వాసము ఉండటము, మరొకటి బాబాపై విశ్వాసము ఉండటముతోపాటు సేవలో కూడా విశ్వాసపాత్రులుగా ఉండటము. ఇటువంటి విశ్వాసపాత్రులైన నిశ్చయబుద్ధి కల పిల్లలు సదా విజయులుగా మరియు నిశ్చింతగా ఉంటారు.

10. ఏ విధంగా జ్ఞానమనే సబ్జెక్ట్ ఉందో, అదే విధంగా సేవ అనే సబ్జెక్ట్ కూడా ఉంది, ఎవరైతే ఇందులో విశ్వాసపాత్రులుగా, నిశ్చయబుద్ధి కలవారిగా ఉంటారో వారే ముందు నంబరులోకి వెళ్ళగలరు. ఉదయము నుండి రాత్రి వరకు మీ ప్రోగ్రామ్‌ను ఫిక్స్ చేసుకుని, రోజు డైరీని తయారుచేసుకోండి ఎందుకంటే మీరు బాధ్యత కల ఆత్మలు, సాధారణమైనవారు కారు, విశ్వ కళ్యాణకారీ ఆత్మలు. ఎంత పెద్దవారిగా ఉంటారో అంతగానే వారి దినచర్య సెట్ అయి ఉంటుంది.

11. విశ్వాసపాత్రుల మొదటి గుర్తు ఏమిటంటే - ప్రతి క్షణము, ప్రతి అడుగు శ్రీమతముపై ఏక్యురేట్‌గా నడుచుకోవడము. ఏక్యురేట్ మూర్తిగా అవ్వడము అనగా సుత్తితో కొట్టడము వంటిది. సుత్తితోనే కొట్టి కొట్టి సరి చేస్తారు. మీరైతే ఉలి దెబ్బలు తినటములో అనుభవజ్ఞులుగా ఉన్నారు, నథింగ్ న్యూ (కొత్తేమీ కాదు). ఆటలా అనిపిస్తుంది కదా. చూస్తూ ఉంటారు మరియు చిరునవ్వుతో ఉంటారు, దీవెనలు ఇస్తూ ఉంటారు. హీరో యాక్టర్ అనగా ఏక్యురేట్ పాత్రను అభినయించే నిశ్చయబుద్ధి నిశ్చింత ఆత్మ.

12. ఎటువంటి కఠినమైన పరిస్థితి అయినా కానీ దానిని ఆటగా భావించటము ద్వారా కఠినమైన సమస్య కూడా తేలికగా అయిపోతుంది. చాలామంది పిల్లలలో ధైర్యము ఉంది కావుననే ఏదైనా విషయము జరిగితే - సరే చేస్తాము, ఆలోచిస్తాము అని అంటారు. ధైర్యమైతే ఉంది కానీ నమ్మకము లేదు. నమ్మకస్థుల మాటలు ఇలా ఉండవు. నమ్మకము అన్న మాటకు అర్థమే - మనసా, వాచా, కర్మణా, అన్ని విషయాలలో నిశ్చయబుద్ధిగా ఉండటము, వారి నోటి నుండి ఎప్పుడు ధైర్యహీనులుగా చేసే మాటలు వెలువడవు.

13. అన్నింటికంటే ముందు స్వయం పట్ల పూర్తి విశ్వాసము ఉండాలి, ఆ తర్వాత బాప్‌దాదా మరియు పూర్తి పరివారములోని ఆత్మల పట్ల విశ్వాసము కలిగి ఉండాల్సి ఉంటుంది. ఎంతగా విశ్వాసపాత్రులుగా ఉంటూ నిశ్చయబుద్ధి కలవారిగా అయ్యి ఏదైనా కర్తవ్యాన్ని చేస్తారో, విశ్వాసపాత్రులుగా ఉన్న కారణంగా సక్సెస్‌ఫుల్‌గా (సఫలతామూర్తులుగా) అవ్వనే అవుతారు. విశ్వాసపాత్రులుగా ఉన్న కారణముగా ప్రతి కర్తవ్యము, ప్రతి సంకల్పము, ప్రతి మాట పవర్‌ఫుల్‌గా (శక్తిశాలిగా) ఉంటుంది.

14. విజయులుగా అయ్యేందుకు పునాది - "నిశ్చయము", ఒకవేళ పునాది పక్కాగా ఉన్నట్లయితే బిల్డింగ్ కదలదు, నిశ్చింతగా ఉంటారు. కానీ కేవలము తండ్రి పట్ల నిశ్చయము ఉండటము కాదు, స్వయముపై కూడా నిశ్చయము మరియు డ్రామాపై కూడా నిశ్చయము ఉండాలి. వాహ్ డ్రామా వాహ్! ఒకవేళ డ్రామాపై నిశ్చయము ఉన్నట్లయితే అకళ్యాణకారీ విషయము కూడా కళ్యాణములోకి మారిపోతుంది.

15. కాపలా కాసే కాపలాదారుడు ఒకవేళ శస్త్రధారిగా ఉన్నట్లయితే, నా శస్త్రము శత్రువులను పారద్రోలేది, వారిని ఓడింపజేసేది అన్న నిశ్చయము ఉన్నట్లయితే, వారు ఎంతో నిర్భయతతో నడుచుకుంటారు. మరి మీ వద్ద కూడా సర్వ శక్తుల రూపీ శస్త్రాలు సదా తోడుగా ఉన్నాయి, కేవలము వాటిని ఆహ్వానించండి అనగా యజమానిగా అయ్యి ఆజ్ఞాపించండి, అప్పుడు సఫలత సదా లభించే ఉంది.

16. ఒకవేళ నిశ్చయమనే పునాది పక్కాగా ఉన్నట్లయితే సహజయోగులుగా, నిర్మల స్వభావము కలవారిగా, శుభభావన మరియు ఆత్మిక దృష్టి కలవారిగా ఉంటారు. నడవడిక మరియు ముఖము ద్వారా ప్రతి సమయము సరళత అనే మెరుపు అనుభవమవుతూ ఉంటుంది. కావున ప్రతి ఒక్కరి విశేషతను స్మృతిలో ఉంచుకుని ఇతరులపై విశ్వాసము ఉంచినట్లయితే వారి మాటల భావము మారిపోతుంది.

17. ఇద్దరు మిత్రులు ఉన్నారు, వారి మధ్య ఒకవేళ ఎవరైనా నిందింపజేయడానికి వస్తే వారు వారి భావాన్ని మార్చివేస్తారు. ఎక్కడైతే నిశ్చయము ఉంటుందో, అక్కడ మాటల భావము మారిపోయి సాధారణ విషయముగా అయిపోతుంది. కావున ప్రతి ఒక్కరి విశేషతలను చూడండి, అప్పుడు అనేకులు ఉన్నప్పటికీ ఒక్కటిగా కనిపిస్తారు. ఏకమతముతో కూడిన సంగఠన ఏర్పడుతుంది. ఎవరైనా ఎవరి గురించైనా నిందింపజేసే విషయాలను వినిపించినట్లయితే, వారికి మద్దతునిచ్చేందుకు బదులుగా వినిపించేవారి మాటల రూపాన్ని పరివర్తన చేయండి.

18. ఎవరు ఎంత నిశ్చయబుద్ధి కలవారిగా ఉంటారో, అంతగానే వారు అన్ని విషయాలలో విజయులుగా అవుతారు. నిశ్చయబుద్ధి కలవారికి ఎప్పుడూ ఓటమి ఉండదు. ఒకవేళ ఓటమి జరిగితే నిశ్చయములో లోపముంది అని భావించాలి. నిశ్చయబుద్ధి విజయీ రత్నాలలో నేను ఒక రత్నాన్ని అని స్వయాన్ని భావించాలి. ఏ విఘ్నము వచ్చినా దానిని పరీక్షగా భావించి దాటి వేయాలి. విషయాన్ని చూడకూడదు, దానిని పరీక్షగా భావించి పాస్ అవ్వాలి.

19. తండ్రిపైనైతే నిశ్చయము ఉంది కానీ స్వయము పట్ల కూడా నిశ్చయబుద్ధి కలవారిగా అయ్యి కార్యాన్ని చేసినట్లయితే ఇక విజయమే విజయము లభిస్తుంది. విజయము ముందు సమస్య అసలేమీ కాదు. అప్పుడు అది సమస్యగా అనిపించదు, ఆటలా అనిపిస్తుంది. ఆటను సంతోషంగా ఆడుకుంటారు. ఏ కార్యమైనా సహజముగా ఉన్నట్లయితే, ఇది ఎడమచేతి ఆట అని అంటారు అనగా ఇది సహజము అని అంటారు. ఇది కూడా బుద్ధికి చెందిన ఆటగా అయిపోతుంది. ఆటలో భయపడరు.

20. కర్మ చేసే కన్నా ముందు - మా విజయమైతే జరిగే ఉంది, అనేక కల్పాలు విజయులుగా అయ్యాము అన్న నిశ్చయాన్ని పెట్టుకోండి. అనేక కల్పాలు, అనేక సార్లు విజయులుగా అయ్యి విజయ మాలలో తిరిగేవారిగా, పూజ్యనీయులుగా అయ్యారు, కావున ఇప్పుడు దానినే రిపీట్ చేయాలి. జరిగి ఉన్న కర్మను మళ్ళీ రిపీట్ చేయాలి అందుకే - ముందే తయారై ఉన్నది... అని అంటూ ఉంటారు. తయారై ఉంది కానీ ఇప్పుడు మళ్ళీ రిపీట్ చేసి "ముందే తయారై ఉన్నది" అన్న సామెతను పూర్తి చేయాలి.

21. వ్యర్థ సంకల్పాలు లేక సంశయము వచ్చే అవకాశము ఉన్నప్పటికీ కూడా సదా బాబా రక్షకుడు, కళ్యాణకారి అన్న సమర్థ సంకల్పాలు నడవాలి. ఈ నిశ్చయానికి తప్పకుండా విజయము లభిస్తుంది. కావున ప్రశ్నార్థకము అన్న వంకర దారిలో వెళ్ళకుండా సదా కళ్యాణమనే బిందువును పెట్టండి. ఫుల్ స్టాప్. ఈ విధి ద్వారా ప్రతి విషయము సహజంగా కూడా అవుతుంది మరియు సిద్ధి కూడా ప్రాప్తిస్తుంది.

22. ఈ నిశ్చయాన్ని, స్మృతిని మరియు సమర్థతను పెట్టుకోండి - అనేక సార్లు బాప్‌దాదాకు చెందినవారిగా అయ్యాము మరియు మాయాజీతులుగా అయ్యాము, మరి ఇప్పుడు అలా అవ్వటము ఏమంత కష్టము! శ్రేష్ఠ ఆత్మనైన నేను విజయీగా అయ్యే పాత్రను అనేక సార్లు పోషించాను అన్న ఈ స్మృతి స్పష్టంగా లేదా? ఒకవేళ స్మృతి స్పష్టంగా లేదంటే బాబా ముందు స్వయాన్ని స్పష్టం చేసుకోలేదు అన్నది నిరూపణ అవుతుంది.

23. పరిస్థితులు ఎలా ఉన్నా కానీ నిశ్చయబుద్ధి కల పిల్లలు పరిస్థితులు వచ్చినప్పుడు తమ స్వ స్థితి యొక్క శక్తి ద్వారా సదా విజయులుగా అనుభవము చేస్తారు. ప్రపంచములోని వారైనా లేక బ్రాహ్మణ పరివారము యొక్క సంబంధ-సంపర్కములోని వారైనా - వీరు ఓడిపోయారు అని భావించినా కానీ అది ఓటమి కాదు, గెలుపు. ఏ సేవలోనైనా, సంగఠనలోనైనా, ప్రకృతి ద్వారా వచ్చే పరిస్థితులైనా కానీ స్వ స్థితిని కానీ లేక శ్రేష్ఠ స్థితిని కానీ కిందా-మీదా చేసినట్లయితే అది కూడా బంధనముక్త స్థితి కాదు. ఈ బంధనము నుండి కూడా ముక్తులుగా అవ్వండి.

24. సాకారములో ఒకవేళ ఎవరైనా నిమిత్త శ్రేష్ఠ ఆత్మ తోడుగా ఉన్నప్పుడు, వారి ద్వారా ఏ విషయాన్ని అయినా వెరిఫై చేయించుకుని, ఆ తర్వాత చేసినట్లయితే నిశ్చయబుద్ధి కలవారిగా అయ్యి చేస్తారు. నిర్భయత మరియు నిశ్చయము, ఈ రెండు గుణాలను ఎదురుగా పెట్టుకుని చేస్తారు. కావున ఎక్కడైతే సదా నిశ్చయము మరియు నిర్భయత ఉంటాయో, అక్కడ సదా శ్రేష్ఠ సంకల్పాల విజయము ఉంటుంది. ఏ సంకల్పాలు చేసినా కానీ, ఒకవేళ సదా నిరాకారుడు మరియు సాకారములోని వారు తోడుగా ఉన్నట్లయితే, వారి ద్వారా వెరిఫై చేయించుకున్న తర్వాత నిశ్చయముతో మరియు నిర్భయతతో చేయండి, ఇలా చేసినట్లయితే సమయము కూడా వ్యర్థమవ్వదు.

25. ఏ విధంగా డాక్టర్ ముందుగా పేషంట్‌కు నమ్మకము కలిగిస్తారు, ఈ డాక్టర్ చాలా మంచివారు, వీరి ద్వారా ఉపశమనము లభిస్తుంది అన్న నమ్మకము కలుగుతుంది. ఒకవేళ డాక్టర్ ఎంత మంచి మెడిసిన్ ఇచ్చినా వారిపై నమ్మకము లేకపోతే ఆ మెడిసిన్ యొక్క ప్రభావము ఉండదు. అలాగే ఆత్మిక డాక్టర్‌గా అయ్యే విషయములో కూడా ఎటువంటి శక్తిశాలి స్టేజ్ ఉండాలంటే ఇక్కడకు చేరుకున్నామంటే తప్పకుండా ఏదో ఒక ప్రాప్తి లభిస్తుంది అన్న నమ్మకము అందరికీ ఉండాలి.

26. ఏ విధంగా కారులో బ్యాటరీ కొద్దిగా వీక్ అయినప్పుడు కారు దానికి అదే నడవదు, అప్పుడు ఇతరుల చేత కారును ముందుకు తోయిస్తారు. అలాగే ఎవరిపైనైనా మీకు నమ్మకము ఉంటే, వారి ద్వారా మీకు సహాయము లభించగలదు అని అనిపిస్తే వారి నుండి కాస్త సహయోగాన్ని తీసుకుని ముందుకు వెళ్ళిపోవాలి. బలహీనతతో కూడిన విషయాలను ఎక్కువగా ఆలోచించకండి, అప్పుడు సంతోషంలో ముందుకు వెళ్తూ ఉంటారు.

27. బాబా సర్వశక్తివంతుడు కావున వారి చేతిని పట్టుకున్నవారు తప్పకుండా చేరుకుంటారు అన్న నమ్మకము పెట్టుకోండి. స్వయము ఎంత బలహీనముగా ఉన్నా కానీ సహచరుడైతే శక్తిశాలిగా ఉన్నారు కదా, కావున తప్పకుండా దాటివేస్తారు. నేను నిశ్చయబుద్ధి విజయీ రత్నాన్ని అని సదా ఈ స్మృతిలో ఉండండి. గతం గత:, బిందువును పెట్టి ముందుకు వెళ్ళిపోండి.

28. తండ్రికి పిల్లలపై పూర్తి విశ్వాసము ఉంది – నా పిల్లలైన వీరే విఘ్న వినాశక ఆత్మలు, పూజ్య ఆత్మలు, ఈ పిల్లలు తండ్రి కన్నా ముందుంటారు. నిమిత్తముగా ఉన్నవారు సదా తండ్రిని కూడా నిశ్చింత చేస్తారు, సదా సంతోషకరమైన వార్తను వినిపించే ప్రతి ఒక్కరూ విశేషమైనవారు. స్వయముపై కూడా అలా విశ్వాసము పెట్టుకుని ఇదే స్మృతి స్వరూపములో ఉన్నట్లయితే విజయులుగా అవుతారు.

29. పరస్పరములో ఒకరిపై ఒకరికి సత్యమైన స్నేహము ఉండాలి, అప్పుడు స్నేహీ ఆత్మ పట్ల ఎప్పుడూ అనుమానము ఉత్పన్నమవ్వదు. వారి స్నేహపూర్వకమైన మాటలు సాధారణంగా ఉన్నా కూడా ఫీల్ అవ్వరు, వారి తేలికపాటి మాటలు కూడా ఎలా అనిపిస్తాయంటే తప్పకుండా వీరు ఏదో అర్థంతో అనుంటారు అని అనిపిస్తుంది. అర్థం లేకుండా, వ్యర్థంగా అనిపించవు. ఎక్కడైతే స్నేహము ఉంటుందో, అక్కడ తప్పకుండా నమ్మకము ఉంటుంది. కావున బ్రాహ్మణ పరివారములో ఒకరి పట్ల మరొకరు ఇంతటి స్నేహాన్ని మరియు నమ్మకాన్ని పెట్టుకుని సంపూర్ణ నిశ్చయబుద్ధి కలవారిగా అవ్వండి, అప్పుడు బ్రహ్మాబాబా ఆశలను పూర్తి చెయ్యగలరు.

30. చాలామంది పిల్లలు, నేను సరిగ్గానే ఉన్నానని నాకు తెలుసు కానీ ఇతరులకు తెలియదు లేక ఇతరులు గుర్తించరు, చివరికైతే తెలుసుకుంటారు లేకపోతే ఏమవుతుందో ముమ్ముందు చూడాలి అని అనుకుంటారు. ఇది కూడా జ్ఞాన స్వరూప, స్మృతి స్వరూప ఆత్మల కొరకు స్వయాన్ని మోసము చేసుకునేటువంటి నిర్లక్ష్యముతో కూడిన మధురమైన నిద్ర. ఎవరి నిశ్చయమనే పునాది దృఢంగా ఉంటుందో వారు ఎప్పుడూ దాగి ఉండలేరు. వారు సదా నిర్భయులుగా మరియు నిశ్చింతగా ఉంటారు.

31. ఏ సమయములోనైనా ఏదైనా పరిస్థితి వస్తే తండ్రిని సహచరునిగా చేసుకున్నట్లయితే నేను ఒంటరివాడిని కాను, నాతో పాటు విశేషమైన శక్తి ఉంది అని అనుభవము చేస్తారు. ఎక్కడైతే తండ్రి ఉంటారో, అక్కడ ఎన్ని తుఫాన్లు ఉన్నా కానీ అది కానుకగా అయిపోతుంది. నిశ్చయబుద్ధి విజయంతి అన్న ఈ టైటిల్ యొక్క స్మృతి ద్వారా విజయులుగా అవ్వండి మరియు విజయీ సంవత్సరాన్ని జరుపుకోండి.